# గులాబీ జనజాతర

వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్ పట్టణం, మర్పల్లి మండల కేంద్రాల్లో గురువారం నిర్వహించిన రోడ్ షో జనసంద్రమైంది. గులాబీ శ్రేణులతోపాటు స్వచ్ఛందంగా వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. ప్రాంతమంతా గులాబీ జెండాలు, కటౌట్లు, ఫ్లెక్సీలతో గులాబీ తోటలా మారింది. ఇసుకపోస్తే రాలనంత జనం రావడంతో జాతరను తలపించింది. మంత్రి కేటీఆర్ మాట్లాడినంత సేపు జనం శ్రద్ధగా విన్నారు. గులాబీ దళం చేసిన కేరింతలు, ఈలలు, నినాదాలతో అక్కడి ప్రాంతమంతా దద్దరిల్లింది. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌లు మ్యానిఫెస్టోను వివరించారు. కళాకారుల ఆటపాటలు ఉర్రుతలూగించాయి. గులాబీ జెండలమ్మ రామక్క.. పాటతో మహిళలు చేసిన డ్యాన్స్‌తో అక్కడున్నవారిలో జోష్‌ను పెంచింది. కారుగుర్తుకే మన ఓటు.. మెతుకు ఆనంద్ గెలుపు ఖాయం.. ప్రతిపక్షాలు మాయం అన్న నినాదాలు మార్మోగాయి.


మర్పల్లి రోడ్ షోలో గులాబీ జెండలమ్మ.. పాటకు డ్యాన్స్ చేస్తున్న మహిళలు


మర్పల్లి రోడ్ షోలో మంత్రి కేటీఆర్ ప్రసంగాన్ని వింటున్న జనం



వికారాబాద్ పట్టణంలోని రోడ్ షోలో పాల్గొన్న అశేషజనవాహిని


వికారాబాద్ పట్టణంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్


మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి


గుండెల నిండా గులాబీ జెండా..


మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్


మర్పల్లిలోని రోడ్ షోలో పాల్గొన్న జనం


నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు




ఉప్పొంగిన అభిమానం


కళాకారుల ఆటపాట..